


తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460



# సమాజాన్ని మేల్కొల్పడమే పాపమా...?



- సంవత్సరాల తరబడి పనిచేస్తున్న జర్నలిస్టులు
- ఇప్పటికీ తప్పని ఆకలి చావులు
- కూతురికి ఉరివేసి తాను ఆత్మహత్య
- ఏ తండ్రికి ఇలాంటి దుస్థితి రాకూడదు
- ప్రభుత్త్వం, ప్రజలకు మధ్య వారధి రిపోర్టర్
- వరంగల్ జిల్లాలో చోటు చేసుకున్న దారుణం
- ఆత్మహత్యకు పాల్పడిన యువ జర్నలిస్ట్
- కూతురితో సహా ఆత్మహత్య
- జిల్లాలో దిగ్భ్రాంతికి లోనైనా జర్నలిస్టులు
- ఆర్థిక సమస్యలతో మృతి చెందడం దారుణం
- జర్నలిస్టుల కుటుంబాలను ప్రభుత్వాలు పట్టించుకుంటే
- ఇలాంటి పరిస్థితులు ఎదురయ్యేది కాదు
- మృతి చెందిన జర్నలిస్టు కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలి
- జిల్లా వ్యాప్తంగా నివాళులు అర్పించిన జర్నలిస్టులు





**తరంగాలు ప్రతినిధి/వరంగల్ :** వరంగల్ జిల్లాలో యువ జర్నలిస్ట్ మృత్యువాత పడ్డ దారుణమైన పరిస్థితి చోటుచేసుకుంది. తాను చనిపోవడమే ఊహించలేని సందర్భమైతే తాను గారాబంగా కనిపించిన కూతురుకి ఉరివేసి, తాను ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకోవడం అత్యంత దారుణమైన పరిస్థితి. సంవత్సరాల తరబడి మీడియాలో పనిచేస్తూ సమాజానికి నూతన చైతన్యం తీసుకురావాలని, తన జీవితాన్ని సార్థకం చేస్తున్న రిపోర్టర్లకు చావే శరణ్యం అన్న పరిస్థితి చోటుచేసుకుంది. ఇలా అనేక సందర్భాల్లో భవిష్యత్తు కలిగిన జర్నలిస్టులు ఆత్మహత్యలకు పాల్పడ్డ సంఘటనలు అనేకంగా ఉన్నాయి. కేవలం జర్నలిస్టుకు సమాజంలో మర్యాద మాత్రమే ఉంటుంది. జీవించడానికి ఒక్క మార్గమైనా లేకుండా పోయిందనడానికి ఇదొక నిదర్శనంగా చెప్పుకోవచ్చు.ఎంతటి కసాయి తండ్రికైనా తన నుంచి వచ్చిన పిల్లల్ని చంపుకునే పరిస్థితి ముమ్మాటికి రాదు. అలాంటిది తెల్లవారితే చాలు ఎక్కడ సమస్యలు ఉన్నాయంటూ సమాజానికి తెలియజేయాలని ఆత్రుతతో పనిచేసే తొలి వెలుగు జర్నలిస్టు వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గా పని చేసే యోగి తన సొంత కూతుర్ని ఉరివేసి తాను ఆత్మహత్య చేసుకున్న ఘటన వరంగల్ జిల్లాను కలచివేస్తుంది.ఈ సంఘటన తెలిసిన ప్రతి ఒక్కరూ ఏ కుటుంబానికి, ఏ తండ్రికి ఇలాంటి దుస్థితి రాకూడదని అభిప్రాయపడుతున్నారు. ఇలాంటి పరిస్థితిపై సమాజమంతా స్పందించినప్పటికీ, ఆ కుటుంబంలో వారు లేని ఆ లోటు తీర్చలేనిది.ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పని చస్తూ నిస్వార్థమైన విధులు నిర్వర్తించే ఓ జర్నలిస్టు కుటుంబం బలిదానానికి ఆహుతి అయిపోయింది. ప్రభుత్వాల తరపున సంక్షేమ పథకాలు ఫలానా పరిస్థితిలో ప్రజలకు వర్తించాలని అలుపెరుగని పోరాటం చేస్తూ సమాజాన్ని మేల్కొల్పడమే జర్నలిస్టు కుటుంబాలకు పాపంగానే కాకుండా శాపంగా మారింది. నిస్వార్థమైన సేవలు అందిస్తూ మీడియా ప్రతినిధులుగా విధులు నిర్వర్తిస్తున్న జర్నలిస్టుల కుటుంబాలకు ఏ ప్రభుత్వం ఏ సందర్భంలో ఎలాంటి సహాయం చేసిన

2

## పాత్రికేయుల ఆత్మహత్యలు ఆందోళనకరం

**జర్నలిస్టుల సంక్షేమాన్ని పట్టించుకోండి**
**జర్నలిస్టుల సంక్షేమాన్ని విస్మరిస్తే రాష్ట్రవ్యాప్త ఆందోళనలు**
**వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా తెలంగాణ జాతీయ కార్యవర్గ సభ్యుడు**
**తాడూరు కరుణాకర్**

**తరంగాలు ప్రతినిధి/కరీంనగర్:** నాలుగు రోజుల వ్యవధిలో ఉత్తర తెలంగాణ ప్రాంతంలో జరిగిన ఇద్దరు జర్నలిస్టుల ఆత్మహత్యలు జర్నలిజంపై ఆధారపడి బతుకుతున్న విలేకరుల జీవితాల్లోని దుర్భర పరిస్థితులకు అద్దం పడుతున్నాయని వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా తెలంగాణ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాడూరు కరుణాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం గోదావరిఖని పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు నాయిని మదనయ్య, శుక్రవారం వరంగల్ జిల్లా కేంద్రంలో మరో యువ పాత్రికేయుడు యోగి రెడ్డి ఆత్మహత్యలు తమను కలచి వేశాయని చెప్పారు. యాజమాన్యాల నుండి జీతభత్యాలు



లేకపోయినా, సమాజ హితమే లక్ష్యంగా అనేకమంది జర్నలిజం వృత్తిపట్ల ఆకర్షితులై, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా కొనసాగుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలోనూ 200 మందికి పైగా జర్నలిస్టులు ఆర్థిక పరిస్థితులు, అనారోగ్య కారణాలతో మృతి చెందిన

2

## కూతురంటే ప్రాణం..!

యోగి రెడ్డికి తన కూతురంటే ఎంతో ప్రేమ. ఆద్యా కూడా తండ్రి అడుగుజాడల్లోనే మెదులుతూ వస్తోంది. ప్రతి విషయంలోనూ తండ్రినే ఫాలో అయ్యేది. ఈ క్రమంలోనే ఇద్దరి మనస్తత్వం కూడా ఒకేలా ఉండేదని వారి సన్నిహితులు చెబుతున్నారు. ఇదిలా ఉంటే దాదాపు రెండు నెలల కిందట యూ ట్యూబ్ ఛానల్ లో ఉద్యోగం మానేసిన యోగి.. ప్రస్తుతం ఖాళీగా ఉంటున్నాడు. ఈ క్రమంలోనే ఇతర ఛానల్స్ లో ప్రయత్నాలు చేస్తున్నాడు. కాగా ఓ వైపు ఇంటి అద్దె భారం, మరో వైపు ప్రస్తుతం వేతనం లేకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు తలెత్తినట్లు తెలిసింది. ఈ క్రమంలోనే తాను ఆత్మహత్య చేసుకునేందుకు నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. తాను చనిపోతే తాను ప్రాణంగా చూసుకునే కూతురు ఆద్యా రెడ్డి భవిష్యత్తు ఎలా ఉంటుందోనని భయపడి పోయిన యోగి.. ముందుగా కూతురుకు ఉరివేశాడు. ఆ తరువాత ఆయనా అదే చీరతో ఉరి వేసుకుని ప్రాణాలు



# సమాజాన్ని మేల్కొల్పడమే పాపమా.......?

(మొదటి తరువాయి)

సందర్భాలు లేకపోయాయి. యోగి తన కూతురితో సహా మృత్యువాత పడ్డ ఘటన అందుకు కారణం నిదర్శనంగా మారింది. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప, ఇటు జర్నలిస్టుల కుటుంబాలు, అటు ప్రజలు అభివృద్ధి చెందిన దాఖలాలు లేకపోయాయి. ఒకవేళ ప్రభుత్వాలు పటిష్టమైన పరిపాలనా కొనసాగించినట్లయితే జర్నలిస్టు కుటుంబాలకు సహాయ సహకారాలు అందిస్తూ, గౌరవ వేతనాలను అందిస్తూ,వారిని ఆదుకోవడం, ప్రభుత్వాలు ఏర్పాటు కావడానికి కృషిచేసిన ప్రజల్లో ఇప్పటికీ అనేక కుటుంబాలు ఈ పూట కొంటే సాయంత్రానికి పస్తులుండే కుటుంబాలు అనేకంగా ఉన్నాయి. ఓ కుటుంబ బాధ్యత తెలిసిన వ్యక్తి తన కుటుంబం సమస్యల్లో ఉందంటే కంటి చూపు పెద్దదిగా చేసుకుని కాపాడుకునే దిశగా పయనిస్తాడు.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలతోపాటు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేసే జర్నలిస్టు కుటుంబాలు సైతం పస్తులు ఉండే పరిస్థితి ప్రభుత్వం



నివాళులర్పిస్తున్న వర్ధన్నపేట జర్నలిస్టులు...

గమనించలేకపోవడం దురదృష్టకరం. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులకు సహాయ సహకారాలు అందించే దిశగా పైనుంచి లేకపోవడం విషాదకరం. ప్రస్తుతం యోగి రెడ్డి ఆత్మహత్యతో అటు ప్రభుత్వానికి ఇటు సమాజానికి మర్చిపోలేని విధంగా ఆయన ఆత్మహత్యతో ఓ సందేశాన్ని ఇచ్చారు. ఆయనలాగే చాలా కుటుంబాలు ఇప్పటివరకు ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటూ జీవిస్తున్న వారు అనేకులు ఉన్నారు.ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని చెప్పుకోవడంతోపాటు జర్నలిస్టుల సంక్షేమానికి సైతం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని నిరూపించేలా ఖచ్చితమైన నిర్ణయాన్ని తీసుకోవాల్సిన సందర్భం ఏర్పడింది.గతంలో పరిపాలన కొనసాగించిన ప్రభుత్వాలు జర్నలిస్టుల కుటుంబాలను పట్టించుకుని ఉంటే ఇలాంటి పరిస్థితి ఎదురయ్యే అవకాశం ఉండేది కాదని జర్నలిస్టులు అభిప్రాయపడుతున్నారు. ఆర్థిక సమస్యలతో ఆత్మహత్యకు పాల్పడిన యోగి రెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని జర్నలిస్టులంతా నినాదాలు చేస్తూ యోగి రెడ్డి, ఆద్యరెడ్డి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ వరంగల్ జిల్లాలో జర్నలిస్టులంతా నివాళులు అర్పించారు. ఇవ్వటికైనా జర్నలిస్టుల కుటుంబాలపై ప్రత్యేక దృష్టి సారించి,అధికారంలో ఉన్న ప్రభుత్వాలు వారి కుటుంబాలను ఆదుకునే దిశగా పయనిస్తూ, పరిపాలన కొనసాగించాలని జర్నలిస్టులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఆర్థిక సమస్యలతో వరంగల్ జిల్లాలో స్టాప్ రిపోర్టర్ విధులు నిర్వర్తిస్తున్న యోగి రెడ్డి తన కూతురుతో సహా మృత్యువాత పడ్డారు. ఇలా గతంలో అనేకసార్లు రిపోర్టర్లు ఆర్థిక సమస్యలు ఎదుర్కొనే పరిస్థితి లేక,మనస్తత్వాన్ని చంపుకోలేక ఆత్మహత్యలకు పాల్పడ్డ సందర్భాలు ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఇప్పటికైనా జర్నలిస్టులు ఆత్మహత్యలకు పాల్పడకుండా ప్రభుత్వాలు సహాయక చర్యలు చేపట్టాలని కోరుతూ జిల్లా పరిధిలోని నియోజకవర్గాల వారీగా జర్నలిస్టులు నినాదాలు చేస్తూ మృతి చెందిన యోగి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి





తెలియజేస్తూ, నివాళులు అర్పించడం జరిగింది. వర్ధన్నపేట నియోజకవర్గం పట్టణ కేంద్రంలో వివిధ ఛానల్, పత్రికల్లో పని చేస్తున్న విలేకరులు యోగి, తన కూతురు ఫ్లెక్సీని అంబేద్కర్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసి, కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. ఇలాంటి పరిస్థితులను నివారించే విధంగా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని జర్నలిస్టులంతా విజ్ఞప్తి చేస్తున్నారు.

## పాత్రికేయుల ఆత్మహత్యలు

# ఆందోళనకరం

(మొదటి తరువాయి) విషయాన్ని గుర్తు చేశారు.తెలంగాణలో జర్నలిస్టుల సంక్షేమం, వృత్తి భద్రత, వారి జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. సమాచార పౌర సంబంధాల శాఖ, మీడియా అకాడమీలకు సమాంతరంగా, జర్నలిస్టుల కోసం ప్రత్యేక వ్యవస్థను తీసుకువచ్చి, దానికి తగినన్ని నిధులు కేటాయించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమాచార పౌర సంబంధాల శాఖ బ్యూరోక్రాట్ల చేతుల్లో, మీడియా అకాడమీ ఒక సంఘానికి నేతృత్వం వహిస్తున్న నేత కనుసన్నల్లో నడుస్తుండడం వల్ల, యావత్ తెలంగాణ జర్నలిస్టు సమాజానికి ఈ వ్యవస్థల పట్ల సంపూర్ణ విశ్వాసం లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం పోరాడుతున్న అన్ని సంఘాల ప్రతినిధులను భాగస్వాములను చేస్తూ తెలంగాణ జర్నలిస్టుల కోసం ప్రత్యేక వ్యవస్థను ప్రభుత్వం రూపొందించాలని, ఇందుకుగాను అన్ని సంఘాల నేతలతో సంయుక్త సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశంలోని కొన్ని రాష్ట్రాలు అమలు చేస్తున్న విధంగా తెలంగాణలో జర్నలిస్టుల పెన్షన్ విధానాన్ని తీసుకురావాలని, రాష్ట్రవ్యాప్తంగా అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో చెల్లుబాటు అయ్యే విధంగా జర్నలిస్టుల కోసం ప్రత్యేక ఆరోగ్య బీమా పథకం రూపొందించాలని, రాష్ట్రంలో పత్రిక యాజమాన్యాలకు జారీ చేస్తున్న ప్రకటనలు నుండి ప్రభుత్వం కొంత మొత్తాన్ని రికవరీ చేసి దానిని జర్నలిస్టుల సంక్షేమం కోసం వెచ్చించాలని కరుణాకర్ డిమాండ్ చేశారు.

## తీవ్ర విషాదంలో

# జర్నలిస్ట్ లోకం

అందరితో కలివిడిగా ఉండే జర్నలిస్ట్ యోగి.. అర్థాంతరంగా తనువు చాలించడంతో ఓరుగల్లు జర్నలిస్టు వర్గాల్లో తీవ్ర విషాదం నెలకొంది. కాగా ఆర్థిక ఇబ్బందుల వల్లే యోగిలాంటి నిఖార్సైన జర్నలిస్ట్ ప్రాణాలు కోల్పోయాడని, ఎన్నో ఏళ్లుగా పని చేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వం అండగా నిలవకపోవడం కూడా యోగి ఆత్యహత్యకు కారణమని వివిధ జర్నలిస్ట్ సంఘాల నాయకులు అభిప్రాయపడ్డారు. జర్నలిస్టులకు ఇళ్లు, ప్లాట్లు ఇస్తామని నమ్మిస్తూ వస్తున్న ప్రభుత్వాలు.. జర్నలిస్టుల ఆకలి చావులకు కారణమవుతున్నాయని మండిపడ్డారు. ఇప్పటికే ఎంతో మంది జర్నలిస్టులు గూడు లేక ఇబ్బందులు పడుతున్నారని, ఇకనైనా ప్రభుత్వం కలగ జేసుకుని వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.




మీ పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని కోరుకుంటూ.....

**తరంగాలు జాతీయ దినపత్రిక**

యాజమాన్యం,పాత్రికేయులు..